## 165వ అధ్యాయం

## ١٦٥ - بَابُ الْبُكَاءِ وَالْخَوْفِ عِنْدَ الْمُرُورِ بِقُبُورِ الظَّالِمِينَ وَمَصَارِعِهِمْ وَإِظْهَارِ الافْتِقَارِ إِلَى اللهِ تَعَالَى وَالتَّحْذِيرِ مِنَ الْغَفْلَةِ عَنْ ذٰلِكَ

## దుర్మార్గుల సమాధుల, అవశేషాల మీదుగా వెళ్ళినప్పుడు భయపడుతూ, విలపిస్తూ వెళ్ళాలి, దైవం ముందు తమ అభాగ్యాన్ని చాటుకోవాలి. ఈ విషయంలో ఏమరుపాటుకు లోనుకారాదు.

٩٥٥ - عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ لأَصْحَابِهِ - يَعْنِي لَمَّا وَصَلُوا الحِجْرَ: دِيَارَ ثَمُود -: «لَا تَدْخُلُوا عَلَى هٰؤُلَاءِ الْمُعَذَّبِينَ إِلَّا أَنْ تَكُونُوا بَاكِينَ، فَإِنْ لَمْ تَكُونُوا بَاكِينَ، فَلَا تَدْخُلُوا عَلَيْهِمْ؛ لَا يُصِيبُكُمْ مَا أَصَابَهُمْ» متفقٌ عليه.

955. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) తన అనుచరులతో పాటు హిజ్ర్ ప్రాంతానికి (అంటే సమూద్ జాతి నివసించిన ప్రాంతానికి) చేరుకున్నప్పుడు, ఆయన తన సహచరులతో, "ఈ దైవశిక్షకు గురయినవారి (ఇండ్ల) సమీపం నుండి వెళ్ళకండి. అటుగా వెళ్ళవలసి వస్తే రోదిస్తూ వెళ్ళండి. రోదించలేని పక్షంలో అసలు అక్కడికి వెళ్ళకండి. వారిపై విరుచుకుపడిన ఆపద మీపై కూడా విరుచుకుపడవచ్చు" అని ఉపదేశించారు.

వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది : దైవ ప్రవక్త (సల్లం) హిజ్ర్ ప్రాంతంగుండా వెళ్తున్నప్పుడు తన సహచరుతో ఇలా అన్నారు : "తమ ఆత్మలకు అన్యాయం చేసుకున్నవారి ప్రాంతాల గుండా వెళ్ళి

وفي روايةٍ قال: لمَّا مَرَّ رَسُولُ اللهِ بالحِجْرِ قال: «لَا تَدْخُلُوا مَسَاكِنَ الَّذِينَ ظَلَمُوا أَنْفُسَهُمْ أَنْ يُصِيبَكُمْ مَا أَصَابَهُمْ إِلَّا أَنْ تَكُونُوا بَاكِينَ» ثُمَّ قَنَّعَ رَسُولُ اللهِ ﷺ رَأْسَهُ وَأَسْرَعَ السَّيْرَ حَتَّى أَجَازَ الوَادِيَ.

నప్పుడు రోదిస్తూనే వెళ్ళండి. వారి మీద విరుచుకుపడిన ఆపదే మీపై కూడా విరుచుకుపడవచ్చు."

అలా అని దైవప్రవక్త (సల్లం) తలమీద గుడ్డ కప్పుకొని వడివడిగా అడుగులు ముందుకువేస్తూ ఆ లోయను దాటి వెళ్ళిపోయారు.

*(సహీహ్ బుఖారీలోని నమాజ్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని ఐహిక అనాసక్తత ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

పూర్వం దైవధిక్కారానికి పాల్పడటం మూలంగా దైవశిక్షకు గురయిన జాతుల్లో సమూద్ జాతి ఒకటి. హజ్రత్ సాలిహ్ (అలైహి) ఈ జాతిని సన్మార్గంపై నడిపించటానికి పంపబడిన దైవప్రవక్త. మదీనా మరియు సిరియాకు మధ్య నున్న ఒకానొక లోయప్రాంతంలో ఈ జాతి నివసిస్తూ ఉండేది. సాలిహ్ (అలైహి) తమ జాతిని ఏకదైవారాధన వైపుకు, విశ్వాసం సదాచరణల వైపుకు పిలిచారు. కాని జాతివారు ఆయన్ని ధిక్కరించారు. తత్ఫలితంగా వారు దైవశిక్షకు గురయ్యారు. వారిపై ఒక పెద్ద ప్రేలుడు విరుచుకుపడింది. దాంతో వారు తమ గృహాలలో ఎలాంటి చలనం, చైతన్యం లేకుండా పడిపోయారు. అసలు వారు ఎప్పుడూ అక్కడ నివసించనే లేదన్నట్లుగా.

హి.శ. పదవ ఏట దైవప్రవక్త (సల్లం) తన అనుచరులతో తబూక్ దండయాత్రకు బయలుదేరినప్పుడు సిరియా సరిహద్దుల్లో ఉన్న 'హిజ్ర్' ప్రాంతంగుండా వెళ్ళారు. ఆ సందర్భంగా ఆయన తన అనుచరులతో అన్న మాటలివి. దీనిద్వారా తెలిసేదేమిటంటే, దైవశిక్షకు గురయిన ప్రాంతాల గుండా వెళ్తున్నప్పుడు అక్కడి అవశేషాలను కేవలం చారిత్రక దృష్టితోనే చూడకుండా వాటి ద్వారా గుణపాఠం కూడా నేర్చుకోవాలి. వాటిని చూసి తమలో దైవభీతిని, సదాచరణ చేసే సద్బుద్ధిని పెంపొందించుకోవాలి. అలాంటి భయంకరమైన శిక్షకు తాము గురికాకుండా ఉండటానికి గతంలో తమవల్ల జరిగిన పాపాలకు పశ్చాత్తాపపడుతూ క్షమాభిక్ష పెట్టమని దైవాన్ని వేడుకోవాలి.